ప్రచురణార్హమైన

భారతదేశ సర్వోన్నత న్యాయస్థానము
క్రిమినల్ అప్పీలేట్ పరిధి
**క్రిమినల్ అప్పీల్ సంఖ్య.758/2010**

**జయమ్మ మరియు వేరొకరు ...... అప్పీలుదారు(లు)**

**వర్సెస్**
**స్టేట్ ఆఫ్ కర్ణాటక ..... ప్రతివాది**

**మరియు**

**క్రిమినల్ అప్పీలు సంఖ్య.573/2016**

**లచ్చమ, తండ్రి పేరు; చాంద్య నాయక మరియు వేరొకరు .... అప్పీలుదారు(లు)**

**వర్సెస్**
**స్టేట్ ఆఫ్ కర్ణాటక .... ప్రతివాది**

తీర్పు

**సూర్యకాంత్, న్యాయమూర్తి:-**

ఉన్నత న్యాయస్థానము కర్ణాటక , బెంగుళూరు వారు తేది.29-07-2008 నాడు జారీ చేసిన ఉమ్మడి తీర్పును వ్యతిరేకిస్తూ , దాఖలు చేసిన ఈ క్రిమినల్ అప్పీళ్ళను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వినియున్నాము. దానిలో ట్రయల్ కోర్టు వారి పరిశీలనలు త్రిప్పివేయబడెను. మరియు అప్పీలు దార్ల విడుదలను రద్దు చేసి , వారికి ఇండియన్ పెనల్ కోడ్ , 1860 ("ఐపిసి") , 1860లోని విభాగము 302 మరియు విభాగము 34 క్రింద జీవిత కారాగార శిక్షను విధించెను.

**వాస్తవ సంగతులు:-**

2. ఈ కేసులోని కక్షిదారులు దగ్గర బంధువులు ప్రాసిక్యూషన్ వారి కేసు ప్రకారము రెడ్డి నాయక (మొదటి అప్పీలు దారు) భార్య జయమ్మ కుటుంబములకు మరియు సన్నారామనాయక (మృతుడు) యొక్క భార్య జయమ్మ మధ్య చాలా సంవత్సరాలుగా వైరము గలదు. ఆ సందర్భముగా తేది.10-09-1998 నాడు ఒక గొడవ జరిగినది. మృతుని కుమారుడైన తిప్పే స్వామి నాయక మొదటి అప్పీలుదారు భర్తయగు రెడ్డి నాయక పైబడి అతనిపై దాడి చేసి గాయ పర్చెను. అటు తరువాత అప్పీలుదార్లు తేది.21-09-1998వ తేదీన మృతురాలి ఇంటికి వెళ్ళి , రెడ్డి నాయక్ పై దాడి గూర్చి అడిగిరి. అప్పీలుదార్లు వైద్య చికిత్స కొరకు రెడ్డినాయక కొరకు ఖర్చు చేసిన 4000/- రూపాయలు ఇమ్మని అడిగిరి. వాడి , వేడి వాగ్వాదము తరువాత అప్పీలుదార్లు మృతురాలు - జయమ్మను కిరోసిన్ లో ముంచి వేసి, ఆమెకు నిప్పు పెట్టిరని ఆరోపించబడెను. ఈ విషయములో అప్పీలుదార్లు ప్రత్యేకమైన పాత్రలు వహించిరని చెప్పబడెను. జయమ్మ రోదనలు వినిన ఆమె వేరొక కుమారుడు రవికుమార్ (పి.డబ్ల్యు-2) మరియు కోడలు సరోజాబాయి (పి.డబ్ల్యు-5 ; తిప్పేషి లేక తిప్పే స్వామి నాయక భార్య), అక్కడకు వచ్చి , మంటలు ఆర్పుతకు ప్రయత్నించిరి. ఇంతలో అప్పీలుదార్లు అక్కడి నుండి పారిపోయిరి. జయమ్మ తీవ్రముగా గాయపడుట వలన , జయమ్మను ఆస్పత్రికి తీసుకొని వెళ్ళుటకు పి.డబ్ల్యు-2, కుమారనాయక (పి.డబ్ల్యు-3) యొక్క సహాయము కోరెను. అప్పుడు గాయపడిన జయమ్మను పి.డబ్ల్యు-2 మరియు పి.డబ్ల్యు-3 , ఎడ్లబండిపై ప్రాథమిక వైద్య కేంద్రము (పి.హెచ్.సి.) , తాలక్ కు తీసికొని రాగా , డాక్టర్ ఎ.తిప్పేస్వామి (పి.డబ్ల్యు-16) గాయపడిన జయమ్మకు ప్రాథమిక చికిత్స చేసి , బాధను పోగొట్టే , కొన్ని మాత్రలను వేసిరి. డాక్టర్ ఎ.తిప్పేస్వామి (పి.డబ్ల్యు-16) తలాక్ పోలీసు స్టేషన్ కు మెడికో-లీగల్ కేసు సమాచారము పంపగా , ఆ సమాచారమును అందుకొని , ఎస్.హెచ్.వో మల్లీ ఖార్జునప్ప(పి.డబ్ల్యు-11) ఆస్పత్రి చేరుకొని గాయపడిన జయమ్మ (పి.డబ్ల్యు-5) యొక్క స్టేట్ మెంట్ ను పి.డబ్ల్యు-16 సమక్షములో రికార్డు చేసెను. జయమ్మ తన స్టేట్మెంట్ లో అప్పీలు దార్ల నందరినీ కేసులో చేర్చినది. అట్టి స్టేట్మెంట్ ఆధారముగా , ఐపిసిలోని విభాగము 504 , 307, 114 మరియు విభాగము 34 క్రింద తలాక్ పోలీసు స్టేషన్ లో క్రైమ్ సంఖ్య.101/1998ను నమోదు చేసిరి , బాధితురాలి యొక్క తీవ్రమైన గాయముల వలన తర్వాత బాధితురాలిని ప్రభుత్వ వైద్యశాల చిత్రదుర్గమునకు తరలించిరి. అయిననూ , ఆమె యొక్క గాయముల వలన తేది. 23-09-1998, ఉదయం 5:30కు ఆమె చనిపోయెను.

3. జయమ్మ మరణ వార్త తెలిసిన పిమ్మట , పోలీసు వారు ఒక ఆవశ్యక లేఖను కోర్టు వారికి పంపి , ఐపిసిలోని విభాగము 307 మరియు విభాగము 34 క్రింద నమోదు చేసిన నేరమును ఐపిసిలోని విభాగము 302 మరియు విభాగము 34 క్రిందకు అట్టి నేరమును మార్పు చేయవలెనని విన్నవించిరి. ఎ.ఎస్.ఐ జె. సంజీవమూర్తి (పిడబ్ల్యు.14) ఆస్పత్రికి వెళ్ళి , శవ మిమర్శ జరిపెను. శవమును శవ పరీక్ష కొరకు పంపగా డాక్టర్ సినీల్ చౌహాన్ (పిడబ్ల్యు.-19) ఒక రూపొందించిరి. డాక్టర్ యొక్క అభిప్రాయము ఏమనగా , ఆమె అఘాతమునకు షాక్ కు లోనైనందుననూ , విపరీతమైన కాలీన

గాయములు వలననూ మృతి చెందినదని తెలిపెను. అటు తరువాత పోలీసువారు అక్కడి ప్రజల అభిప్రాయములు సేకరించి , కొన్ని వస్తువులను రమేశ్ నాయక (పిడబ్ల్యు-1) మరియు ఈశ్వరనాయక (పిడబ్ల్యు-15) సమక్షములో స్వాధీనము చేసికొనిరి. విచారణ కొనసాగునప్పుడు పి.ఎస్.ఐ చంద్రహాస్ నాయక్ (పిడబ్ల్యు-13) మరియు సిపిఐ శంకర్ (పిడబ్ల్యు-18) సాక్షుల వాంగ్మూలములను రికార్డు చేసి , అప్పీలుదార్లను అదుపులోనికి తీసికొనిరి. అయిననూ , మొదటి అప్పీలుదారుడు బెయిలును పొ ందగలిగెను. ఆ విధముగా ఆమె అరెస్టు అయిన పిమ్మట విడుదల చేయబడెను.

4. విచారణ పూర్తి కాబడి , చార్జిషీట్ దాఖలైన తరువాత కేసును అదనపు సెషన్స్ జడ్జి , చిత్రదుర్గకు పంపించిరి. ఐపిసిలోని విభాగములు 504 , 302 ,114 మరియు34తో కలిపి అభియోగములు రూపిండించబడెను. దానికి అప్పీలుదార్లు నేరము చేయలేదని తెలిపి , ట్రయల్ ను కోరుకొనిరి. ప్రాసిక్యూషన్ వారు ముద్దాయిల నేరమును రూఢి పరచుటకు 19 మంది సాక్షులను విచారించి , 13 డాక్యుమెంట్స్ ను పరిశీలించిరి, అప్పీలు దార్లు యొక్క వాంగ్మూములు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973 ("సి.ఆర్.పి.సి")లోని విభాగము 313 క్రింద రికార్డు చేసినపుడు దానిలో వారు నేరమును పూర్తిగా తోసిపుచ్చిరి వారు వారి వాదనను బలపరచే సాక్ష్యాధారమును చూపలేదు.

5. ట్రయల్ జరుగు సమయములో ప్రాసిక్యూషన్ తరపు సాక్ష్యులు ప్రతికూలముగా మారిరి. మృతురాలి కుమారుడు వేరొక సంఘటనల క్రమమును పేర్కొనుచూ ,మృతురాలి కుమారుడు తిప్పేస్వామి నాయక మొదటి అప్పీలుదారు భర్తను కొట్టుట వలన, అరెస్టు కాబడి జైలుకు వెళ్ళి నందున భరించలేక మృతురాలు ఆత్మహత్య చేసికొనెనని ధృఢముగా చెప్పెను. మరియు ఆ సంఘటన తర్వాత మృతురాలు మాట్లాడలేక పోయెనని పి.డబ్ల్యు-2 తెలిపెను. అదే విధముగా , మృతురాలు యొక్క కోడలు (పి.డబ్ల్యు-5) కూడా ప్రాసిక్యూషన్ వారు చెప్పిన దానితో విభేధించుచూ , మృతురాలు ఏవిధముగా చనిపోయినదో తెలియదని తెలిపెను. ఆమె భర్త తిప్పే స్వామి నాయక అరెస్టు గూర్చి పి.డబ్ల్యు-5 తెలుపుచూ , 10-09-1998న ఎలాంటి గొడవ జరగలేదనియూ , ఆమె భర్తను అరెస్టు చేయుటకు గల కారణము తనకు తెలియదని పేర్కొనెను. మహాజరు సాక్ష్యులైన పి.డబ్ల్యు-1 మరియు పి.డబ్ల్యు-15 కూడా ప్రాసిక్యూషన్ వారి కేసును సమర్ధించలేదు. మెటీరీయల్ సాక్షులైన పి.డబ్ల్యు-11 (కె.వి.మల్లిఖార్జునప్ప) మరియు పి.డబ్ల్యు-16 (డాక్టర్ ఎ. తిప్పేస్వామి) మాత్రమే ప్రాసిక్యూషన్ వారితో ఏకీభవించిరి. మృతురాలి వాంగ్మూలములో (ఎక్స్.పి-5)ల అప్పీలుదార్లు ఆమెపై హత్య ప్రయత్నము చేసిరని తెలుపుట నిజమనియు , ఆమె స్వయముగా తన వాంగ్మూలము నిచ్చెనని , వారు పేర్కొనిరి.

6. జయమ్మ కాలిన గాయాల వలన చనిపోయెననుటలో ఏ విబేధము లేనందున , ఆమె మరణము ఆత్మహత్య లేక హత్యా అనెడి కఠినమైన ప్రశ్న ట్రయల్ కోర్టు వారు ఎదుర్కొనిరి. ముద్దాయిలు హత్యా

నేరము చేసినరని తెలుపుటకు మృతురాలు యొక్క వాంగ్మూలము (ఎక్స్.పి.-5 ), మరణ వాంగ్మూలముగా రికార్డు చేయబడిన ఆ ఒక్క మెటీరీయల్ తప్ప వేరే ఆధారము లేదు. ముద్దాయి యొక్క నేరమును రుజువు చేయుటకు అట్టి వాంగ్మూలముపై ప్రాసిక్యూషన్ వారు ఎక్కువగా ఆధారపడిరి. అయినను ఉపశాంతి కల్గించే పరిస్థితులైన తిరిగిపోయిన సాక్షుల యొక్క సాక్ష్యములు , బాధితురాలి కాలిన గాయములు , బలమైన రుజువులు లేకపోవుట కావున ప్రాసిక్యూషన్ వారు ఎక్స్.పి-5 యొక్క నిజాయితీని అర్ధవంతమైన సందేహాలకు అయితీతముగా రుజువు చేయలేకపోయిరని ట్రయల్ కోర్టు వారు అభిప్రాయపడిరి. పి.డబ్ల్యు-11 మరియు పి.డబ్ల్యు-16 వారు ప్రాసిక్యూషన్ వారి కేసును సమర్థించిననూ , అది స్పష్టముగా లేదని , మరియు సంతృప్తికరంగా తోచుట లేదని అభిప్రాయపడిరి. ఫలితముగా , ప్రాసిక్యూషన్ వారు వారి బాధ్యతను నిర్వర్తించుటలో విఫలము చెందిరని కోర్టు తీర్మానించి, అప్పీలుదార్లను విడుదల చేసెను.

7. ఉన్నత న్యాయస్థానము వారు ట్రయల్ కోర్టువారి తీర్మానమును త్రిప్పివేస్తూ , మరణ వాంగ్మూలము గట్టి రుజువుగా నిలుచునని , నేర నిరూపణకు అది చాలునని తీర్మానించెను. అప్పీలు దార్ల తరపున అనేక వాదనలు వినిపించినా , ఉన్నత న్యాయస్థానము వాటిని త్రోసిపుచ్చుచూ , తిరిగిపోయిన సాక్షుల సాక్ష్యములు విశ్వాసయోగ్యమైనవి కావని స్పష్టముగా తెలిపిరి. దానికి బదులుగా, ఉన్నత న్యాయస్థానము వారు మరణ వాంగ్మూలము (ఎక్స్.పి-5) లోని సంగతులను ధృవీకరించిన పి.డబ్ల్యు-11 మరియు పి.డబ్ల్యు-16 అనువరాల సాక్ష్యములపై దృష్టి నిలిపిరి. పి.డబ్ల్యు-11 మరియు పి.డబ్ల్యు-16 అనువారు చెప్పిన సాక్ష్యములను మరియు మరణ వాంగ్మూలములోని సంగతులను నమ్మకపోవుటకు ఎలాంటి కారణము లేనందున , ట్రయల్ కోర్టువారు విడుదల చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులను త్రిప్పివేసిరి. ఫలితముగా ఐసిపిలోని విభాగము 302 మరియు విభాగము 34 క్రింద అప్పీలుదార్లకు జీవిత ఖైదును విధించిరి.

8. ఉన్నత న్యాయస్థానము వారి ఉత్తర్వుతో అసంతృప్తి చెందిన అప్పీలుదార్లు వారికి విధించిన శిక్షకు వ్యతిరేకముగా ఈ రెండు క్రిమినల్ అప్పీళ్ళను దాఖలు చేసిరి. ఉన్నత న్యాయస్థానము వారు వారి ఉపసంహారములను ఒక క్లుప్తమైన ఉత్తర్వులో పొందు పర్చినందున , వారి వివాదాస్పద తీర్పులోని సంబంధిత పేరా సంఖ్యలు 4 మరియు 6 లోని ఫలితమును గూర్చి తిరిగి తెలియజేయుట మాకు యుక్తమైనదిగా తోచుచున్నది.

"4. క్షుణ్ణముగా పరిశీలించిన మీదట ,మెట్రియల్ సాక్షులైన పి.డబ్ల్యు-2 మరియు పి.డబ్ల్యు-2 మరియు పి.డబ్ల్యు-5 వారి సాక్ష్యమును త్రిప్పివేసినను, మరణ వాంగ్మూలమనే రుజువును ప్రాసిక్యూషన్ వారు ప్రవేశ పెట్టినందున, అది గట్టిసాక్ష్యముగానున్నది.పి.డబ్ల్యు.11 వాంగ్మూలమును రికార్డు చేసి, మరణ వాంగ్మూలమును ఎక్స్.పి-5గా డాక్టర్ పి.డబ్ల్యు.16

సమక్షములో రికార్డు చేసెనని ధృవీకరించెను. మరియు ఎక్స్.పి.5 లో డాక్టర్ తన ప్రమాణీకరణను లిఖించెను. మరియు మృతురరాలు స్వస్థచిత్తముతోనూ , ఎవరి బలవంతము లేకుండా , ఆమె స్వయముగా వాంగ్మూలమును ఇవ్వగా, తన సమక్షములో పి.డబ్ల్యు.11 దానిని రికార్డు చేసెనని డాక్టర్ తెలియజేసెను. ముద్దాయిలందరూ ఉమ్మడి ఉద్దేశముతో ఆమె చావుకు కారణమైనారని ఎక్స్.పి–5లోని విషయములు ముద్దాయిలను కేసులో ఇరికించుచున్నవి.

6. కేసులోని పత్రములు క్షుణ్ణముగా పరిశీలించిన మీదట సాక్ష్యమును త్రిప్పివేసినట్టి సాక్షుల సాక్ష్యమును విశ్వసించనక్కర లేదని గ్రహించితిమి. పి.డబ్ల్యు.16 యొక్క సాక్ష్యము ప్రకారము మృతురాలు వాంగ్మూలమునుఎక్స్.పి–5లో స్వస్థచిత్తముతో, స్వయముగా చెప్పేనన్న విషయము తెలియుచున్నది. పి.డబ్ల్యు–11 సాక్ష్యము ప్రకారము పి.డబ్ల్యు.16 యొక్క సమక్షములో అతడు వాంగ్మూలమును రికార్డు చేసెనానియూ, ఎక్స్.పి–5లో డాక్టరు యొక్క ప్రమాణీకరణ వ్రాయబడినదని తెలియుచున్నది. పి.డబ్ల్యు.ఎస్.1 మరియు 16 యొక్క సాక్ష్యములను మరియు ఎక్స్.పి–5లోని సంగతులను నమ్మకపోవుటకు సరియైన కారణము లేదు. వైద్య పరీక్ష నివేదికలో కాలిన గాయాల వలన మరణము సంభవించేనని తెలుపుటకు బట్టి ఎక్స్.పి.5లో విషయములు రూఢి పరచబడినవి. పైన చెప్పబడిన దానిని బట్టి, వారిని విడుదల చేయుట చట్టరీత్యా సరికాదని మేము గమనించితిమి. కాబట్టి, దానిని కొట్టివేసితిమి. ఫలితముగా ఈ క్రింది ఉత్తర్వు జారీ చేసితిమి; అప్పీలును అంగీకరించి, అనుకూల తీర్పు ఇవ్వడమైనది. ఐపిసిలోని విభాగములు 302 మరియు 34 క్రింద సంఖ్య;1 నుండి 4 వరకు గల ముద్దాయిలకు శిక్ష విధించబడెను. వారికి జీవిత ఖైదు విధించబడెను."

**వాదనలు:–**

9. చాలా వరకు కక్షిదారుల తరపు న్యాయవాదుల వాదనలు విన్నాము. మరియు రికార్డును లోతుగా పరిశీలించితిమి. అప్పీలుదార్ల తరపున చేసిన ముఖ్యమైన వాదన లేవనగా , ఉన్నత న్యాయస్థానము వారి ఉత్తర్వులో ఏ మాత్రము స్పష్టత లేదని ,సకారణముగా ట్రయల్ కోర్టు వారు జారీ చేసిన విడుదల ఉత్తర్వును త్రిప్పివేయుట దోషభరితమని పేర్కొనిరి. ఈ కోర్టువారు వెలువర్చిన వరస తీర్పులు , మరియు' చంద్రప్ప వర్సెస్ స్టేట్ ఆఫ్ కర్నాటక , పేర్ల సోమశేఖర రెడ్డి మరియు ఇతరులు వర్సెస్ స్టేట్ ఆఫ్ ఎపి ''స్టేట్ ఆఫ్ రాజస్థాన్ వర్సెస్ షేరా రామ్ ,'ముఖియా వర్సెస్ స్టేట్ , మరియు 'శివ శరణప్ప వర్సెస్ స్టేట్ ఆఫ్ కర్నాటక కేసులలో జారీ చేసిన తీర్పులలో తెలిపినదేమనగా , ఉన్నత న్యాయస్థానము వారు విడుదల సంబంధిత ఉత్తర్వులలో జోక్యము చేసుకొనునపుడు రికార్డులో గల సాక్ష్యాధారాలను నిశితముగా పరీక్షించుట వారి బాధ్యత అనియూ , ఖచ్చితమైన , బలమైన పరిశీలన ద్వారా ట్రయల్ కోర్టు వారి ఉత్తర్వును నిపులుట అసాధ్యమను విషయమును లేక ఎందువలన ఆ ఉత్తర్వులో జోక్యము

చేసికొనవచ్చునో తెలుపవలెనని దాని సారాంశము. ఉన్నత న్యాయస్థానము సాక్ష్యాధారాల యొక్క పూర్తి విలువను లెక్కించలేదనియు మరియు ట్రయల్ కోర్టు వారి నిశిత గమనికలు పరిశీలించలేదనియూ, ఆ విధముగా క్రిమినల్ ప్రొసీజరు కోడ్ లోని సెక్షన్ 378 క్రింద గల బాధ్యతను నిర్వర్తించుటలో విఫలమైనది వాదించెను. ఆ వాదనకు కొనసాగింపుగా తెలిపినదేమనగా , ప్రస్తుత కేసులోని, వాస్తవములు , పరిస్థితులలో ఎక్స్.పి.5 , అనగా ఉద్దేశి ంచబడిన మరణ వాంగ్మూలము ఒకే ఆధారమనియు, అట్టి ఒక్క ఆధారముతో అప్పీలుదార్లను శిక్షవిధించ లేమనియు వాదించెను. ఈ కోర్టు వారు 'సురేందర్ కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ హరిహణ 'లో ఇచ్చిన తీర్పులో పై ఆధారపడి తెలిపినదేమనగా, డాక్యుమెంట్ ఎక్స్.పి-5 సందేహాలతో కూడినందున , వేరే ఇతర ఆధారాలు లేనందున, ఎక్స్.పి.5 ఒకే ఒక్క ఆధారమైనందున అది ఒక్కటి మాత్రమే శిక్షను విధించ గల అర్హతను పొందనేరాదని పేర్కొనెను , న్యాయవాది గారు 'పా పరం బాక రోసమ్మ , మరియు ఇతరులు వర్సెస్ స్టేట్ ఆఫ్ ఎపి కేసును మా దృష్టికి తీసుకొని వచ్చిరి. వారి వాదన ఏమనగా , మృతురాలి మరణ వాంగ్మూలము రికార్డు చేయక మునుపు మృతురాలు స్వస్థచిత్తముతో నున్నదని వాంగ్మూలము ఇచ్చుటకు ఆమె మానసిక స్థితి సరిగానే ఉన్నదని వైద్యులు ధృవ పత్రము నియవలెననియు , అట్టి ధృవీకరణ జరగకుండా ఉన్నత న్యాయస్థానము వారు ఎక్స్.పి-5 పై ఆధారపడకుండా ఉండవలసినదని తెలిపిరి. మరియు ప్రాసిక్యూషన్ వారు ప్రస్తుత కేసులో గల కారణము లేక ఉద్దేశమును రూఢిపరచుటలో ఘోరముగా విఫలమయినారన్నా సంగతిని ఉన్నత న్యాయస్థానము వారు ఉపేక్షించిరనియు , ఆవిధముగా అప్పీలుదార్లు శిక్ష విధించుట సమర్ధనీయము కాదనియు పేర్కొనిరి.

10. దానికి వైవిధ్యముగా , ప్రభుత్వ న్యాయవాది ఉన్నత న్యాయస్థానము వారు శిక్షవిధిస్తూ ఇచ్చిన తీర్పును సమర్ధించెను. ఆయన వివాదాస్పద ఉత్తర్వులలోని నాల్గవ మరియు ఆరవ పెరాలను మా దృష్టికి తీసుకొని వచ్చి , ఈ విధముగా సూచించెను ఉన్నత న్యాయస్థానము వారు సరియైన కారణములు తెలియజేస్తూ తీర్పు నిచ్చుటయే కాక, విడుదల ఉత్తర్వులో వారు జోక్యము చేసుకొనుటకు గల విశేష కారణములను అధికారికంగా, సమర్ధించెనని విశదపర్చెను. ఆయన ' విజయ్ పాల్ వర్సెస్ స్టేట్'(గవర్నమెంట్ ఆఫ్ ఎన్ సిటీ ఆఫ్ ఢిల్లీ) కేసుపై ఆధారపడి , ఈ విధముగా పేర్కొనెను. నూటికి నూరు శాతము కాలిన గాయాల కేసులలో , కోర్టులు ముద్దాయిని శిక్షించుటకు మరణ వాంగ్మూలముపై ఆధారపడవచ్చునని వాదించెను.

**విశ్లేషణ:-**

11. ప్రతికూల వాదనలను బట్టి , మా పరిశీలన కొరకు ఈ క్రింది ప్రశ్నలు ఉత్పనమైనవి.

ఎ. సి.ఆర్.పిసిలోని 378 విభాగము క్రింద, తన అధికారములనుపయోగించుచూ, ఉన్నత న్యాయస్థానము ట్రయల్ కోర్టువారి తీర్మానమును త్రిప్పి వేయుటలో తప్పు చేసినదా?

బి. అప్పీలు దార్ల చేతిలో మృతురాలు హత్య కావింపబడినదని ప్రాసిక్యూషన్ వారు విజయవంతముగా నిరూపించగలిగిరా?

12. తేదీ.22-09-1998 నాటి మరణ వాంగ్మూలము ఎక్స్.పి-5 యొక్క రుజువు విలువ మరియు దాని స్థిరత్వము చుట్టూనే మొత్తము కేసు తిరుగుతున్నట్లుగా కన్పించుచున్నది. కె.వి మల్లికార్జునప్ప (పి.డబ్ల్యు-11) పోలీసు ఆఫీసర్ ఎక్స్.పి.-5ను రికార్డు చేసినట్లుగా అతనిచ్చిన స్థిరమైన వాంగ్మూలము పైననూ, డాక్టర్ ఎ.తిప్పేస్వామి (పి.డబ్ల్యు-16) మరణ వాంగ్మూలము రికార్డు చేయు సమయములో అక్కడ హాజరుగా ఉండి , మృతురాలి మానసిక స్థితి వాంగ్మూలము ఇచ్చుటకు బాగుగానే ఉన్నదని ధృవీకరించిన విషయము పైననే కాక ఉన్నత న్యాయస్థానము ఎక్స్.పి-5 పై ఎక్కువగా ఆధార పడెను. అందువలన తర్జుమా చేయబడిన మరణ వాంగ్మూలము (ఎక్స్.పి-5) తిరిగి చూపించుట ఉపయోగకరముగా ఉండునని భావించినందున ఇక్కడ ప్రదర్శించడమైనది :-

“నేను పైన తెలిపిన విశాలసములో నివాసముంటున్నాను. కురుకొప్పకుదగ్గరలో గల నా ఇంటిలో నిద్రించుచుండగా, రాత్రి 10 గంటలకు మాగ్రామ నివాసి రెడ్డి నాయక్ మరియు అతని భార్య జయమ్మ కురుకొప్పదగ్గరకు వచ్చి ,నా కొడుకు ఆమె భర్తను కొట్టినందున ఆమె 4వేలరూపాయలను ఖర్చు పెట్టేనని చెప్పి , బూతులు తిట్టెను. ఆ సమయములోనేనేమియు చెప్పక ,మౌనముగా నుంటిని , అకస్మాత్తుగా, రెడ్డి నాయక్ భార్య జయమ్మ మీదకు చంద్రనాయక్ కొడుకు లచ్చనాయకరామనాయక్ కొడుకు తిప్పేషి, మరియు నమ్యానాయక్ కొడుకు శంకర నాయక ఆమె ముందుకు వచ్చి ఆమెను చంపుతామని బెదిరించిరి. మరియు ఆమె శరీర మంతటిపై కిరోసిన్ పోసి , నిప్పుపెట్టిరి. అందువలన నా చేతులపై , నా శరీరమంతా కాలిన గాయాలైనవి. నేను అరవడము మొదలు పెట్టగానే , అక్కడి నుండి ముద్దాయిలు పారిపోయిరి. నా కొడుకు రవి , నా కూతురు శారదమ్మ మల్లినాయక భార్య నా శరీరమంతట నీళ్ళు పోసి , మంటను చల్లార్చెను మరియు నా కొడుకు రవి , నా కూతురు శారదమ్మ నన్ను బండిలో తాలూకా ఆఫీసుకు చికిత్స కొరకు తీసికొని వచ్చిరి. చట్టరీత్యా , ముద్దాయిలపై తగిన చర్య తీసుకోవలసినదిగా వేడుకొనుచున్నాను. ”

13. ఈ దశలో అసలైన మరణ వాంగ్మూలమును (కన్నడ భాషలోఉన్నది) కూడా మేము పరిశీలించితిమని తెలుపుట సందర్భాను సరముగా నుండును. అసలు (ఒరిజినల్) మరణ వాంగ్మూలము గాయపడిన వ్యక్తి యొక్క వాంగ్మూలముతో ప్రారంభించబడెను. పోలీసు ఆఫీసర్ పి.డబ్ల్యు.11, అడిగిన ప్రశ్నలపై అట్టి వాంగ్మూలము ఖచ్చితముగా ఆధారపడియున్నది. సరిగ్గా

వాంగ్మూలము క్రింద గాయపడిన (చనిపోయిన) వారి వేలిముద్ర వేయబడినది. మరణ వాంగ్మూలమును స్వదస్తూరితో రికార్డు చేసిన పోలీసు ఆఫీసర్ (పి.డబ్ల్యు.11) యొక్క సంతకము దాని క్రిందనే గలదు. ఆ పేజీలో కొంత స్థలమే ఉన్నందున, పేజీకి ఎడమవైపున వాయవ్యము నుండి ఈశాన్య దిశలో విడగొట్టబడిన పదములతో డాక్టర్ ఎ.తిప్పేస్వామి (పి.డబ్ల్యు.16) వ్రాసినది ఈ విధముగా నున్నది," రోగికి ఆ సమయములో మానసిక స్థితి బాగున్నది ," కుడివైపు పేజీలో మిగిలిన స్థలములో పోలీసు ఆఫీసర్ (పి.డబ్ల్యు.11) ఈ విధముగా వ్రాసెను ; తేది.22-09-1998 నాటి రాత్రి 1-15 సమయమున అతడు తాలూకా ఆస్పత్రిలో వాంగ్మూలమును రికార్డు చేసిన తరువాత పోలీసు స్టేషన్ కు వచ్చి, ఐపిసిలోని విభాగములు 504 , 307 మరియు 34 క్రింద కేసును క్రైమ్ నెంబర్.101/1998 గా నమోదు చేసెనాని వ్రాసెను , పి.డబ్ల్యు-11 ఇట్టి సూచనలను వేరే సిరాతో వ్రాసెను. మరియు పి.డబ్ల్యు-11 అసలు (ఒరిజినల్) మరణ వాంగ్మూములో ' చిన్న దిద్దుబాటు చేయుటకు అదే గోల్డన్నుతో చేసెను. అనగా కొన్ని పదములు వేరే ఇంక్ తో వ్రాసిన వాటిని మరణ వాంగ్మూలములోని రెండు వరసలు మధ్య చేర్చెను.

14. మరణ వాంగ్మూలము (ఎస్.పి-5) యొక్క వాస్తవ ఒప్పుదల మరియు విశ్వాసము గూర్చి మేము ఉదహరించుటకు ముందుగా , కేస్ లా ప్రకారము మరణ వాంగ్మూలము యొక్క రుజువుల విలువను గరహించుటయు మరియు అట్టిఒకే ఒక్క వాంగ్మూలముపై ఆధారపడి విధించబడిన శిక్ష నిలబడునా అనియు బేరీజు వేయుట మాకు ఉపయోగకరముగా నుండును. అత్యధికమైన ' కేసు లా ' అనెడి ధనరాశి ఉన్నదనియూ , ఈ అంశముపై ఈ కోర్టువారు న్యాయశాస్త్రం సంబంధముగా ఎంతో శ్రమించిరని మాకు తెలిసిననూ , మేము కొన్ని తీర్పులు ప్రస్తుత కేసుకు సంబంధించిన వాటిని సూచించుచున్నాము. అట్టి తీర్పులను సంక్షిప్తముగా గమనించేదము.

ఎ. '**పి.వి.రాధాకృష్ణ వర్సెస్ స్టేట్ ఆఫ్ కర్నాటక** కేసులో ఈ కోర్టు వారు పరిశీలించిన శేషించిన ప్రశ్న ఏదనగా, కాలిన గాయముల శాతము వలన అనుభవించిన బాధ మరణ వాంగ్మూలము యొక్క విశ్వసనీయతను, బహుశా వాంగ్మూలము యొక్క రికార్డింగును ప్రభావితము చేయునా అనునది , ఈ విషయములో సర్వతో ముఖముగా ఒకే నిబంధన ఉండాలని లేదనియూ , కాలిన గాయము యొక్క స్వభావము, శరీరములో ఏ అవయవము కాలినది , మనశక్తి మీద ఆ కాలిన గాయము చూపే ప్రభావము మరియు తక్కిన సంగతుల పైన ఆధారపడునని తీర్మానించిరి.

బి. ' చక్కో వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ కేసులో ఈ కోర్టు వారు 70 సంవత్సరముల వయసులో , 80% కాలిపోయిన గాయాలు గల మృతుని యొక్క మరణ వాంగ్మూలముపై ఆధారపడిన ప్రాసిక్యూషన్ వారి కేసును అంగీకరించలేదు. గాయపడిన వ్యక్తి కాలిన సుమారు 8 నుండి 9 గంటల తర్వాత సమగ్రమైన మరణ వాంగ్మూములో చిన్న వివరములను అనగా ఉద్దేశము మరియు ఏ విధముగా గాయాల బాధను

అనుభవించెనో చప్పగలడంటే, దానిని ఒప్పుకొనుట కష్టమైన విషయమని తీర్మానించిరి. అయినా , ఆ కేసులో చనిపోయిన వ్యక్తి యొక్క మానసిక స్థితి , శరీర స్థితి మరణ వాంగ్మూలము నిచ్చుటకు అనుకూలము గానే ఉన్నదని డాక్టర్ ధృవీకరించ లేదు. అయిననూ , మరణ వాంగ్మూలములో సంఘటన రికార్డు చేసిన ఆ డాక్యుమెంట్ యొక్క నిజాయితీ గూర్చి భారీ సందేహాలకు తావు నిచ్చెనుని ఈ కోర్టు అభిప్రాయ పడెను. గాయముల ధృవీకరణ పత్రములో డాక్టర్ " రోగి స్పృహలో ఉండి మాట్లాడుచున్నది" అని వ్రాసినను , ఆ విషయము దానంతటదే ప్రాసిక్యూషన్ వారి కేసును ముందుకు నడిపించదు. ఎందుకనగా మరణ వాంగ్మూలము ఇచ్చునప్పట్టి రోగి స్థితి గాని , డాక్టర్ యొక్క మౌఖిక సాక్ష్యము గానీ , కేసు పరిశోదనా అధికారి మొదటి సారి కోర్టు ముందు ఇచ్చిన సాక్ష్యము గానీ , ఏవిధము గానూ ప్రాసిక్యూషన్ వారి కేసును బఃగు చేయదని కోర్టు అభిప్రాయపడెను.

సి. ' షామ్ శంకర్ కాకరియా వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర ', కేసులో , మరణవాంగ్మూలము పరీక్షించబడని రుజువు మాత్రమే అనియూ , ఇతర రుజువుల వలె , అట్టి వాంగ్మూలము కల్తీ లేని నిజమనియు, దానిని ఆధారము చేసుకొనుట పూర్తిగా సురక్షితమని కోర్టు వారిని తృప్తిపరచవలెనని పునరుద్ఘాటించిరి. మరియు 'పాసిబెన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ గుజరాత్ , కేసులోని తీర్పుపై ఆధారపడి ఈ కోర్టు మరణ వాంగ్మూలమును అదుపు చేయు అనేక పూర్వపు తీర్పులను సంగ్రహ పరచి ,'షామ్ శంకర్ కంకరియా' కేసులోని తీర్పును మరల మరల పేర్కొనెను.

" i) రూఢి పర్చకుండా మరణవాంగ్మూలమును ప్రాతిపదికగా చేయకూడదని శాసనము గానీ, దూర దృష్టి గానీ లేదు. ( మున్నా రాజా వర్సెస్ స్టేట్ ఆఫ్ ఎమ్.పి(1976) 3 ఎస్.సి.సి.104); చూడుము)

ii) ఒకవేళ కోర్టు, మరణ వాంగ్మూలము నిజమైనదనియూ,స్వచ్చంధముగా ఇచ్చినదనియూ, దాని ఆధారముగా శిక్ష విధించవచ్చుననియూ తృప్తి పడితే అట్టి వాంగ్మూలమును, రూఢి పర్చనక్కరలే స్టేట్ ఆఫ్ యు.పి. వర్సెస్ రామ్ సాగర్ యాదవ్ (1985)1 ఎస్.సి.సి. 552 మరియు రమావతీ దేవి వర్సెస్ స్టేట్ ఆఫ్ బిహార్ (1983)1 ఎస్.సి.సి.211 ) చూడుము)

iii)కోర్టు మరణవాంగ్మూలమును క్షుణ్ణంగా పరిశోధించి, అట్టి వాంగ్మూలము బోధన వలన గానీ వెనుక ఎవరో చెప్పుట వలన, గానీ, ఊహించుట వలన గానీ చెప్పినదికాదని రూఢిగా తెలుసుకొనవలెను. మృతునకు తనపై దాడి చేసిన వారిని పరిశీలించుటకు, గుర్తించుటకు అవకాశమున్నది. మరియు వాంగ్మూలమిచ్చుటకు సమర్ధమైన పరిస్థితిలో నున్నాడు (కె.రామచంద్ర రెడ్డి వర్సెస్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (1976)3 ఎస్.సి.సి 618) చూడుము).

( iv) మరణ వాంగ్మూలము అనుమానాస్పదముగా తోచినప్పుడు, రూఢిమైన రుజువు లేకుండా దానిని ప్రాతిపదికగా తీసుకోరాదు. (రషీద్ బేగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఎమ్ .పి.(1974)4 ఎస్.సి.సి. 264], చూడుము.

( v) మృతుడు స్పృహలో లేనపుడు, మరణ వాంగ్మూలము ఇవ్వలేనపుడు, దానికి సంబంధించిన రుజువును త్రోసిపుచ్చవలెను. (కాకె సింఘ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఎమ్.పి. (1981 ఎస్.యు.పి.పి.25); చూడుము.

( vi) మరణ వాంగ్మూలములో బలము లేనప్పుడు దాని ఆధారముగా శిక్ష విధించరాదు. (రామ్ మనోరథ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ యు.పి.(1981)2 ఎస్.సి.సి.654 ) చూడుము.

(vii) సంఘటన గూర్చిన వివరాలు మరణ వాంగ్మూలములో లేనంత మాత్రాన అట్టి వాంగ్మూలమును త్రోసి పుచ్చరాదు. (స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర వర్సెస్ కృష్ణమూర్తి లక్ష్మీ పతినాయుడు (1980 ఎస్.యు.పి.పి. ఎస్.సి.సి.455) చూడుము.

( viii) అదే విధముగా, అట్టి వాంగ్మూలము సంక్షిప్తముగా నున్నదనే కారణముతో దానిని నిరాకరించరాదు. దానికి వైవిధ్యముగా, వాంగ్మూలము చిన్నదిగా ఉండుట వలన దానిలోని నిజమును నిర్ధారించును. (సూరబ్ దేవో ఓజా వర్సెస్ స్టేట్ ఆఫ్ బిహార్ (1980 ఎస్.యు.పి.పి.769) చూడుము.

( ix) సాధారముగా, మృతుడు యొక్క మానసిక స్థితి మరణ వాంగ్మూలము నిచ్చుటకు సరిగా ఉన్నదని డాక్టరు గారు యొక్క అభిప్రాయము తెలిసికొన్న తర్వాతనే కోర్టు వారు తృప్తి చెందేదరు. కానీ, మృతుడు మరణ వాంగ్మూలమును ఇచ్చుటకు స్వచ్ఛ చిత్తముతో నున్నాడని , ప్రత్యక్ష సాక్షులు చెప్పినపుడు వైద్యుని అభిప్రాయము చెల్లదు. (నాన్ హ రామ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఎమ్.పి. (1988 ఎస్.యు.పి.పి. ఎస్.సి.సి.152 ) ; చూడుము.

( x) ప్రాసిక్యూషన్ వారు చెప్పిన విషయము మరణ వాంగ్మూలములో ఇచ్చిన విషయముతో విబేధించినపుడు అట్టి వాంగ్మూలమును ప్రాతిపదికగా తీసుకోరాదు. (స్టేట్ ఆఫ్ యు.పి. వర్సెస్ మదన్ మోహన్ (1989)3 ఎస్.సి.సి. 390) ; చూడుము.

( xi) ఒకవేళ మరణ వాంగ్మూలము తీరులో ఒకదాని కంటే ఎక్కువ వాంగ్మూలములున్నచో , మొదటి సారి చెప్పిన దానినే తీసుకొనవలెను. అయినను ఒకదాని కంటే ఎక్కువ మరణ వాంగ్మూలములు నమ్మదగినవి గానూ , ఆధారపడదగినవి గానూ , తీర్మానించినపుడు వాటిని అంగీకరించ వలెను. (మోహన్ లాల్ గంగారామ్ గెహానీ వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర (1982) 1 ఎస్.సి.సి.700]" చూడుము.

15. మరణ వాంగ్మూలము చట్టరీత్యా రికార్డు చేయబడినపుడు , అది సంఘటన గూర్చి బలమైన , యుక్తమైన వివరణ ఇచ్చినపుడు , కోర్టు వారు అట్టి ఏకైక రుజువుపై ఆధారపడి ముద్దాయికి శిక్ష విధించవచ్చునని చెప్పనగత్యము లేదు. ఈ కారణముతోనే ఎవిడెన్స్ యాక్ట్, 1872లోని విభాగము 32 సాధారణ నియమము అగు వినిన సాక్ష్యమును అంగీకరించరాదన్న విషయముకు వ్యతిరేకముగా మినహాయింపు నిచ్చెను. మరియు క్లాజ్ (1) చనిపోయిన తన వాంగ్మూలము ప్రవేశ పెట్టవచ్చుననిరి. ఒక వ్యక్తి తన మరణకారణమును లేక తన మరణము సంభవించుటకు గల అధికమైన గాయములు లేక తనను గాయపర్చుటకు గల పరిస్థితులను తెలిపే వాంగ్మూలమును మరణ వాంగ్మూలము 'గా వర్గీకరించిరి. ఆవిధముగా మరణ వాంగ్మూలమును సాక్ష్యముగా తీసికొనబడును. ముందు చెప్పినట్లుగా, చంపాలని కుట్రచేసినపుడు అవే మానవ భావనలు ఒక న్యాయ పరాయణుడును నిర్ధిషియు ప్రమాణము చేసినపుడు పుట్టించును. ఒక వ్యక్తి యొక్క చివరి మాటలు తన చావుకు ముందు చెప్పినవి నిజమైనవి గానూ , ఎలాంటి దురుద్దేశము గాని , దుష్టత్వముతో కూడినవి గానీ ఉండవని నమ్ముదురు. అందువలన మరణ వాంగ్మూలమును చెప్పిన వ్యక్తి బ్రతుకుననే ఆశకు తావు లేనప్పుడు , ఆవశ్యకత సూత్రము ననుసరించి మరణ వాంగ్మూలమును సాక్ష్యముగా ఒప్పుకోనవచ్చును. అట్టి వాంగ్మూలము ఆధారపడదగినదని కని పెట్టినపుడు అది తప్పక శిక్ష విధించుటకు ప్రాతిపదికగా నుండును.

16. ఈ కోర్టు వారు సురేందర్ కుమార్ కేసులో వెలువరించిన తీర్పును గమనించదగును. ఆ కేసులో, బాధితురాలు కాలిన గాయాలతో ఆస్పత్రిలో చేర్చబడినది. ఆమె యొక్క మరణవాంగ్మూలము ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ చే రికార్డు చేయబడినది. మొదట ఈ కోర్టు వారు ఉద్ధేశించబడిన మరణ వాంగ్మూలము పై, 95-97 శాతము కాలిన గాయాలతో వేలిముద్ర వేయగలదా అని సందేహించిరి , అటు పిమ్మట గమనించినదేమనగా , "మృతురాలు యొక్క వాంగ్మూలము రికార్డు చేయునపుడు డాక్టర్ గారు ఆమె అట్టి వాంగ్మూలము ఇచ్చే స్థితిలో ఉన్నదని ఎలాంటి ప్రమాణీకరణ చేయలేదు." ఆమె వాంగ్మూలము రికార్డు చేసిన తరువాతే , ప్రశ్నలకు సమాధానము లిచ్చునపుడు రోగి స్పృహలోనే ఉన్నదనియు 'వాంగ్మూలము ఇచ్చుటకు సమర్ధత కలిగియున్నది ' అని డాక్టర్ స్టేట్ మెంట్ ఇచ్చెను. ఆరోపించబడిన మరణ వాంగ్మూలము రికార్డు చేయుటకు ముందు బాధితురాలికి ఆమె చికిత్సలో భాగముగాపోర్ట్ విన్ మరియు పెథిడిన్ ఇంజక్షన్లు ఇచ్చినందున ఆమె సాధారణ జాగరూకతలో ఉండే

అవకాశము లేదని ఈ కోర్టువారు చివరిగా గమనించిరి. మరణ వాంగ్మూలము రూఢి చేయబడితేనే గానీ దానిని ప్రాతిపదికగా చర్య తీసుకోరాదని చట్టరీత్యా నియమము గానీ , ముందు చూపు గానీ లేకపోయిననూ, మరణ వాంగ్మూలము నిజమైనదనియూ , బాధితురాలు స్వంత తెలివితో ఇచ్చినదనియు కోర్టువారు నమ్మవలసి ఉన్నది. అప్పుడు మాత్రమే మరణ వాంగ్మూలమును రుధిపరచక పోయిననూ, అట్టి వాంగ్మూలమునే ఏకైక ప్రాతి పదికగా శిక్ష విధించవచ్చును.

17. పైన పేర్కొన్న సూత్రములకు అనుగుణముగా ,' సంపత్ బాబ్ సో కాలే మరియు ఇంకొకరు వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేసులో ఈ కోర్టు వారు శిక్షను ఒప్పుకొనుటకు నిరాకరించిరి. ఆ కేసులో 98% కాలిన గాయాలున్న బాధితురాలికి బాధ నివారణ కొరకు ఇంజక్షన్స్ ఇచ్చిన తరువాత బాధితురాలు ఇచ్చిన మరణ వాంగ్మూలమును రికార్డు చేసిరి. ఈ కోర్టు వారు జాగ్రత్తగా వ్యవహరించుట వలన, బాధితురాలు వాంగ్మూలము ఇచ్చుటకు స్వస్థ చిత్తముతో ఉన్నదా? లేదా? అను తీవ్రమైన సందేహాలను వ్యక్తపరచిరి, బాధితురాలు తీవ్రమైన బాధకు గురి అయినదనీ , మత్తు ఇంజక్షన్ ఇచ్చినపుడు ఆమె భ్రాంతికి లోనైనదనే విషయమును పూర్తిగా త్రోసిపుచ్చలేమని గమనించిరి. మరియు ప్రత్యేకముగా గమనించినదేమనగా , "బాధితురాలు వాంగ్మూలము నిచ్చుటకు స్వస్థ చిత్తముతో నున్నదని డాక్టర్ గారు, బాధితురాలు వాంగ్మూలము నిచ్చు సమయములో కాక,వాంగ్మూలము రికార్డు చేసిన తరువాత లిఖిత పూర్వకముగా తెలిపిరి సాధారణముగా విషయము వేరే విధముగా ఉండవలసినది. (ధృవీకరణ చేయబడెను)

18. ఉద్దేశి ంచబడిన మరణ వాంగ్మూలము (ఎక్స్.పి-5) యొక్క సాక్ష్యాధారాల విలువను ఇప్పుడు గుర్తించవలసి ఉన్నది. ముందుగా గమనించినట్లుగా , మృతురాలి కుమారుడు మరియు కోడలు వారి పొరుగు వారు మరియు దగ్గరలో గల మిగిలిన సక్ష్యులు తిరిగిపోయిరి. మరియు ప్రాసిక్యూషన్ వారి కేసును సమర్ధించలేదు. ఇద్దరు మెటీరీయల్ సాక్షులు మాత్రము మిగిలిరి. వారిలో పోలీసు ఆఫీసర్ కె.వి.మల్లికార్జునప్ప (పి.డబ్ల్యు-11) మరణ వాంగ్మూలమును వ్రాసిన వారు మరియు విచారణాధికారి మరియు వారే ప్రాసిక్యూటర్ రెండవ వారు కీలకమైన సాక్షియైన డాక్టర్ ఎ. తిప్పస్వామి (పి.డబ్ల్యు-16) ఆయన ఆ సమయములో పి.హెచ్.సి, తలాక్ లో పనిచేయుచుండెను. ఆయన చెప్పిన దానిని బట్టి గాయపడిన వ్యక్తి యొక్క వాంగ్మూలము అతని సమక్షములో తీసుకొనబడినదని , ఆ సమయములో రోగి స్వస్థచిత్తముతో ఉన్నదని తెలియుచున్నది. పి.డబ్ల్యు-16 జయమ్మ (మృతురాలు )ను ఆస్పత్రిలో చేర్పించరని పోలీసు వారికి తెలిపెను. మరియు క్రాస్ ఎగ్జామినేషన్ లో రోగికి బాధ నివారణ ఇంజక్షన్లు ఆమెను ఆస్పత్రిలో చేర్పించిన వెంటనే ఇచ్చిరని ఒప్పుకొనెను. ఫోర్త్ డిగ్రీ కాలిన గాయాల కేసులో రోగి "మతిస్తిమితము కోల్పోవుననియూ , కలవరమునకులోనౌననియూ" అతడు ఒప్పుకొనెను. బాధనివారణ ఇంజక్షన్లు వలన మత్తుకు లోనౌనన్న సంగతిని అతడు నిరాకరించలేదు. 'చేయి , శరీరము పూర్తిగా కాలిపోయెను" మరియు " చేయి వేళ్ళతో శాకావలెను" అన్న విషయమును అతడు

నిరాకరించలేదు. పోలీసు వారు వాఙ్మూలమును రికార్డు చేయకముందు అతని లిఖిత పూర్వక అనుమతిని తీసికొనలేదని యధార్ధముగా తెలిపెను.

19. కె.వి. మల్లికార్జునప్ప (పి.డబ్ల్యు–11) తెలిపినదేమనగా , అతడు పోలీసు స్టేషన్లో ఎస్.హెచ్.ఓ గా ఉండగా, ఆ రాత్రి 12–45 సమయములో తాలూకా ప్రభుత్వ ఆస్పత్రి నుంచి అతనికి ఒక ఫోన్ వచ్చినదని, అతడు ఆస్పత్రికి వెళ్ళి ,జయమ్మ కాలిన గాయాలతో నుండుట , గమనించెను. అతడు చెప్పిన దాని ప్రకారము, డాక్టర్ ఆమెను పరీక్షించి ,'ఆమె మాట్లాడగలిగే స్థితిలో ఉన్నదని అని చెప్పెను. అప్పుడు జయమ్మ వాంగ్మూలమును డాక్టర్ సమక్షములో తీసికొని , అతడు సంతకములు చేయగా , డాక్టర్ గారు కూడా వ్రాత పూర్వకముగా ఒప్పుకొని , సంతకము పెట్టేనని చెప్పెను. పి.డబ్ల్యు–11ను క్రాస్ ఎగ్జామిన్ చేసినపుడు , "జయమ్మ కొడుకు , కోడలు మరియు వేరొక వ్యక్తి....... " ఉన్నారని వాంగ్మూలమిచ్చెను. అయిననూ , గాయపడిన వ్యక్తి యొక్క వాంగ్మూలమును రికార్డు చేయుటకు ముందు ఎలాంటి వ్రాత పూర్వక అనుమతిని తీసుకోలేదని ఒప్పుకొనెను. మరియు అతడు 'జయమ్మ అనగా గాయపడిన వ్యక్తిని ఎలా జరిడినది ' అని ప్రశ్నించగా , ఆమె సంఘటన గూర్చి వివరించెను..... గాయపడిన జయమ్మ ముద్దాయిల వివరములను వర్ణించెను. ఆమె యొక్క వ్రేలు కాలిపోలేదు గనుక , బొటన వ్రేలిముద్ర తీసికొనబడెను."

20. మృతురాలి కుమారుడైన రవికుమార్ (పి.డబ్ల్యు–2) , గాయాలపాలైన అతని తల్లిని ఆస్పత్రికి ఎవరు తీసికెళ్ళారనే సంగతిని చెప్పకుండా తప్పించుకొనెను. ప్రాసిక్యూషన్ వారి మిగతా కేసును కూడా అతడు త్రోసిపుచ్చెను. మృతురాలి కోడలైన సరోజ బాయి (పి.డబ్ల్యు–5) కూడా , ప్రాసిక్యూషన్ వారి కేసును పూర్తిగా త్రోసిపుచ్చెను. ఇట్టి సాక్ష్యములు సంఘటనకు సంబంధించిన నేరము గూర్చి సూచించుట లేక నేరములో ఇరికించుటను వివరముగా చెప్ప గల స్థితిలో ఆస్పత్రికి , వెళ్ళుటకు ముందు గానీ , ఆస్పత్రికి తీసుకు వెళ్ళిన తర్వాత గానీ గాయపడిన వ్యక్తి ఉన్నదని చెప్పే ప్రాసిక్యూషన్ వారి కేసును సమర్ధించలేవు. వారు చెప్పిన విషయాలు , డాక్టర్ ఎ.తిప్పస్వామి (పి.డబ్ల్యు–160) మరియు పోలీసు ఆఫీసర్ కె.వి.మల్లికార్జునప్ప (పి.డబ్ల్యు–11) యొక్క వాంగ్మూలమునకు భిన్నముగా నున్నవి.

22. వీలైనంత వరకు ఈ అంశమును పరిశీలించిన తరువాత , మరియు అసలైన (ఒరిజనల్) డ్యాక్యుమెంట్ ఎక్స్.పి–5 (కన్నడ భాషలో నున్నందున దానిలోని విషయాలను అర్ధము చేసుకొనకుండా మరియు డాక్టరు గారు వ్రాసినది ఆంగ్ల భాషలో నున్నదాని బట్టి మాత్రమే గ్రహించి , కన్నడ భాషలోని విషయమును అనువాదము చేసి రికార్డులో ఉంచిన దానిని చదివిననూ , అట్టి పత్రము మరియు పి.డబ్ల్యు–11 మరియు పి.డబ్ల్యు–16 రూఢిగా తెలిపిన సంగతుల ప్రాతిపదికగా ,

అప్పీలుదార్లకు శిక్షవిధించుట పూర్తిగా సురక్షితమని మేము తీర్మానించుట లేదు. ఈ క్రింది పొందు పరచిన పరచిన అనేక కారణాలను బట్టి మేము ఆ విధముగా చెప్పగలము:-

మొదటిగా, మరణ వాంగ్మూలములో వివరించిన సంఘటనలు చాలా ఖచ్చితముగా నున్నవి. సామాన్యమైన మానసిక స్థితిలో ఉండే సాక్షి కూడా అంత సరిగ్గా చెప్పగలడని ఊహించలేము. మృతురాలిని ప్రశ్నించితినని పోలీసు ఆఫీసర్ పేర్కొనిననూ , ఉద్ధేశి ంచబడిన మరణ వాంగ్మూలము ప్రశ్న-జవాబు పద్ధతిలో లేదు. పోలీసు ఆఫీసర్ యొక్క ప్రత్యక్ష లేక పరోక్ష ప్రాబల్యత ఒకే దిశలో జవాబులను ప్రభావితము చేసినట్లుగా జవాబులను ప్రభావితము చేసినట్లుగా కంపించుచున్నది. రెండవదిగా, గాయపడిన బాధితురాలు ముసలితనములోనున్న , చదువురాని వ్యక్తి అందువలన సంఘటనకు సంబంధించిన సూక్ష్మమైన అంశముల గూర్చి కూడా అంత పూర్తి కచ్చితమైన వివరణ ఆమె ఇచ్చుట మానవ శక్తికి మించినదిగా తోచుచున్నది.

ముదవదిగా, బాధితురాలుకు బాధనివారణ కొరకు ఎక్కువ మత్తును కలిగించే మందులు ఇచ్చినారని రికార్డులో అవసరమైన సాక్ష్యాధారములున్నది. బాధితురాలి శరీరములోని ముఖ్యమైన భాగములు 80% కాలిపోయిన గాయాలైనప్పుడు ఆమె ఎంతో నొప్పితోనూ , బాధతోనూ చుట్టుకుపోవునని , న్యాయముగా ఊహించవచ్చును. ఆమె భ్రాంతికి, భ్రమకు లోనగుటకు అవకాశమున్నదనే విషయాన్ని పూర్తిగా త్రోసిపుచ్చలేము. డాక్టర్ (పి.డబ్ల్యు-16) వాంగ్మూలము రికార్డు చేసిన తారువత బాధితురాలు వాంగ్మూలము ఇచ్చుటకు ఆమె మానసిక స్థితి సరిగానే ఉన్నదని ధృవీకరించిననూ, అది వాంగ్మూలము ఇచ్చుటకు ముందుగా డాక్టర్ చెప్పవలసి ఉండును. అది సామాన్యముగా పాటించవలసిన పద్ధతి. అందు మూలముగా కూడా మేము ఈ విధముగా చెప్పవలసివచ్చెను. గాయపడిన వ్యక్తి యొక్క మనశక్తికి తీవ్రమైన హాని జరిగినందున సమాచారమిచ్చు పద్ధతిలో కాకుండా పోలీసు ఆఫీసర్ (పి.డబ్ల్యు-11) ఏవిధముగా ఉద్దేశించెనో ఆ ప్రకారమే వాంగ్మూలము నిచ్చెనుని మాకు తోచుచున్నది. అప్పీలుదారులను గొడ్డలితో సాగదీయాలని గానీ , వారిని కేసులో ఇరికించాలనే ఉద్ధేశము గానీ పోలీసు ఆఫీసర్ (పి.డబ్ల్యు.11)కు లేదన్నది నిజము. కానీ, ఒక క్రిమినల్ కేసును త్వరితముగా పరిష్కరించాలనే అత్యాసక్తితో , వాంగ్మూలమును రికార్డు చేయుటకు ముందు బాధితురాలి యొక్క స్థితిని గూర్చి డాక్టరు ధృవీకరణ కొరకుండా తప్పిపోయెను. అట్టి వాంగ్మూలమును రికార్డు చేయుటకు ఒక న్యాయాధికారిని గానీ, ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ను గానీ పిలుచుట ఆవశ్యకమని అతడు తలంచలేదు. అతడు ఆ విధముగా వ్యవహరించుటకు గల కారణములు అతనికి మాత్రమే తెలుసు, నాల్గవదిగా , బాధితురాలి శరీర భాగములపై గల కాలిన గాయముల వైఖరి విషయములో , డాక్టర్ ఎ.తిప్పేస్వామి (పి.డబ్ల్యు.16) ఇచ్చిన సమాచారము మరియు పోలీసు ఆఫీసర్ కె.వి. మల్లిఖార్జునప్ప ఇచ్చిన సమాచారము మధ్య తీవ్రమైన బేధమున్నది. బాధితురాలికి శరీరములో ఏర్పడిన కాలిన గాయాలలో , చేతులకు కూడా గాయాలైనవని డాక్టర్ ఒప్పుకొనెను , కానీ, బాధితురాలి

చేతులు గాయాలకు గురికానందున ఆమె బొటన వెలి ముద్ర వేయగలిగినదని ధృఢంగా చెప్పెను , మేము అట్టి వేలిముద్రను నిశితముగా పరిశీలించగా , అది చాలా సహజముగా కన్పించినది. అదే జరిగితే, గాయాల తీవ్రత మరియు స్వభావము గూర్చి ఎక్కువ ప్రామాణికత గల డాక్టర్ గారి వాంగ్మూలము అబద్ధమని తెలును.

ఐదవదిగా, మరి ముఖ్యముగా , పోలీసు ఆఫీసర్ కె.వి.మల్లిఖార్జునప్ప (పి.డబ్ల్యు.11) , తాను వాంగ్మూలము రికార్డు చేయుటకు ముందు గాయపడిన వ్యక్తి వాంగ్మూలము ఇచ్చుటకు ఆమె మానసిక స్థితి సరిగా ఉన్నదా అను విషయమును ధృవీకరించమని డాక్టరును అడగలేదని నిజాయితీగా ఒప్పుకొనెను. పోలీసు ఆఫీసర్ మరియు డాక్టర్ కూడా ఈ తీవ్రమైన లోపమును డాక్టర్ మౌఖికముగా చెప్పిన దానితో కప్పిపుచ్చాలని ప్రయత్నించిరి. పోలీసు ఆఫీసర్ పరిస్థితిని పూర్తిగా తన ఆధీనములోనికి తీసుకొని చట్టమునసుసరించక జరిగిన తప్పును కన్పించకుండా చేయాలనే ఉద్ధేశముతో ,ముందుగా వ్రాసిన కాగితములో దొరికిన స్థలములో డాక్టర్ (పి.డబ్ల్యు.16)తో తర్వాత వ్రాయించెను. అట్టి చర్య స్థిర పర్చబడిన చట్టవిధానము కాదు.

ఆరవదిగా, హత్య చేయుటకు ఆరోపించబడిన ఉద్ధేశము చాలా సందేహాస్పదముగా నున్నది. దానిలో లేశమంత రుజువు కూడా లేదు. మొదటి అప్పీలుదారు యొక్క భర్తపై బాధితురాలి కొడుకు దాడిచేసినందున బాధితురాలిపై కిరోసిన్ పోసి , నిప్పు పెట్టిరని చెప్పిన వాంగ్మూలములోని నిజమును కనిపెట్టుటకు ప్రాసిక్యూషన్ వారు ఎలాంటి ప్రయత్నము చేయలేదు. మరియు ముద్దాయిలు దాడికి గురైన– బాధితుడు తన చికిత్స కొరకు ఖర్చు పెట్టిన రూ.400000/– ఇమ్మని బలవంత పెట్టుచున్నాడని చెప్పిన దానిలో నిజాన్ని పరిశీలించలేదు. మృతురాలి స్వంత కుమారుడు మరియు కోడలు ఈ సంఘటనను ఒప్పుకోకుండా, వారి తల్లి/అత్త ఆత్మహ్యత చేసుకొనెనని తెలిపినప్పుడు ఏమి చేయలేము.

**ఏడవదిగా**, మేము ఎక్స్.పి–5 పాటపడకుండా ఆగిపోవుటకు కక్షిదారుల ప్రవర్తన కారణమైనది. అనగా, అది హత్య వలన సంభవించిన మరణమైతే , సహాయమును ఆశించుట సహజముగా జరుగును. అయితే , బాధితురాలి కొడుకు (పి.డబ్ల్యు–2) మరియు ఆమె కోడలు (పి.డబ్ల్యు–5) సంఘటన గూర్చి సాక్ష్యము చెప్పేవారు. బహుశా , గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి తీసుకొని వెళ్ళుటకు ఏర్పాట్లు చేయునపుడు తప్పకుండా ఒక ఫిర్యాదును పోలీసు వారికి ఇచ్చేవారు. దానికి విభిన్నముగా , డాక్టర్ మరియు పోలీసు ఆఫీసర్ యొక్క సాక్ష్యము ప్రకారము మృతురాలి కొడుకు , కోడలు , పొరుగువాడు ఆస్పత్రిలో హాజరైరి కానీ, ఎవరూ కూడా అంత ఘోరమైన నేరము గూర్చి పోలీసు వారికి సమాచారమీయలేదని తెలియుచున్నది. సంఘటన జరిగిన కొన్ని గంటలలోనే మృతురాలి కొడుకును, కొడలిని ముద్దైలు ఆధీన పర్చుకొన్నారని అంగీకరించుట కష్టము ఇట్టి అసాధారణ

నడవడిక మరియు ప్రవర్తన , చేసుకొనెనన్న సమాంతర విషయమునకు ఉతమిచ్చుచున్నది. ఎనిమిదవదిగా, మేము ఉద్దేశించబడిన మరణ వాంగ్మూలములోని సంగతులు ఎక్స్.పి-5 ఒప్పుకొనకపోవుటకు గల కారణమేదనగా , బాధితురాలు జయమ్మ తేదీ.22-09-1998 నాడు 12:30 ఉదయమునకు ఆస్పత్రికి తీసుకొనిరాబడినది. ఆమె దాదాపు 30 గంటల తర్వాత తేదీ:23-09-1998 నాడు 5:30 కు కాలిన గాయాలతో చనిపోయినది వాస్తవము ప్రాసిక్యూషన్ వారి కేసు గానీ, పి.డబ్ల్యు-11 లేక పి.డబ్ల్యు-16 గానీ మృతురాలి వాంగ్మూలము ఎక్స్.పి.5 తీసికొనిన వెంటనే , మృతురాలు స్పృహకోల్పోయెనని గానీ , లేక కోమాలోనికి వెళ్లిపోయెనని గానీ తెలుపలేదు , కాబట్టి పార్సిక్యూషన్ వారికి న్యాయాధీశ /ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ను పిలిచి , మరణ వాంగ్మూలమును రికార్డు చేయుటకు చాలినంత సమయమున్నది. అట్టి అధికారులు న్యాయపరంగా శిక్షణ మరణ వాంగ్మూలమును రికార్డు సమయములో తప్పనిసరిగా , ముందుగా పాటించవలసిన విధానము , అనగా బాధితురాలు వాంగ్మూలము ఇచ్చుటకు ఆమె మానసిక స్థితి సరిగానే ఉన్నదని డాక్టర్ ధ్రువీకరించాలని తెలుసుకొని ఉండును. జ్యుడీషియల్ లేక ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ సమక్షములోనే విధిగా మరణ వాంగ్మూలము రికార్డు చేయబడాలని , జ్యుడీషియల్ లేక ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ద్వారా రికార్డు చేయబడితే గానీ , అట్టి ఏక రుజువుగా నున్న మరణ వాంగ్మూలముపై ఆధార పడరాదని చట్టములో లేదని తెలుపుటకు మేము ఆత్రపడుచున్నాము. ఇది దురదృష్టికి నియమము మాత్రమే మరియు వాస్తవములు , పరిస్థితుల దృష్ట్యా జ్యుడీషియల్ లేక ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ మాత్రమే మరణ వాంగ్మూలము రికార్డు చేయుటకు ఎంచుకొనినచో, అట్టి చర్య ప్రాసిక్యూషన్ కేసుకు బలమిచ్చును.

23. ఉన్నత న్యాయస్థానము వారి అభిప్రాయములో పరీక్షించే అధికారముతో యాంత్రికంగా సి.ఆర్.పి.సి.లోని విభాగము 378 క్రింద అప్పీలుదాలకు శిక్షవించిరి. కానీ ట్రయల్ కోర్టు వారు ‘ సాధ్యమైన అభిప్రాయమును ఏర్పరచుకొనిరి. ఉన్నత న్యాయస్థానము వారు వారి అభిప్రాయమే సరియైనదని తీర్మానించినంత మాత్రమున ట్రయల్ కోర్టు వారిచ్చిన తీర్పును కొట్టివేయలేము. ట్రయల్ కోర్టు వారిచ్చిన త్రిపు వక్రముగా నున్నదనియూ , వారు చివరకు తేల్చిన విషయాలు అసాధ్యమైనవిగా నున్నవనియూ, వారు రికార్డులో గల సాక్ష్యాధారాలను, రుజువులను సరిగా చదివి, విశేషణ చేస్తే, అట్టి తీర్మానము ట్రయల్ కోర్టు వారు చేయలేరని , ఉన్నత న్యాయస్థానము వారి అభిప్రాయము. మరో విధముగా చెప్పాలంటే, మెటీరీయల్ ఎవిడెన్స్ ను పరిశీలించుటలో ట్రయల్ కోర్టు వారికి పూర్తి తప్పు అభిప్రాయము కలుగుట వలన న్యాయవిచారణ తప్పు మార్గములో సాగినదని ఉన్నత న్యాయస్థానము వారు తీర్మానించకపోతే, ట్రయల్ కోర్టు వారిది సరైన అభిప్రాయమనియూ , వారి తీర్పులో జోక్యము అవసరము లేదనియు చెప్పవచ్చును. ఇట్టి స్వయం నిర్బంధ సిద్ధాంతము ఉన్నత న్యాయస్థానము వారి అధికారములను ఆక్షేపించదు. సరికదా, అప్పీలులో విడుదలకు వ్యతిరేకముగానున్న సాక్ష్యాధారాలను తిరిగి పరిశీలించి , వాస్తవాలను గుర్తించి , విభిన్నమైన అభిప్రాయమునకు వచ్చుటకు అవకాశమిచ్చును.

24. ప్రస్తుత కేసును ఇట్టి పరిమాణాలపై విలువ కట్టినపుడు , ఉన్నత న్యాయస్థానము వారిచ్చిన ఉత్తర్వులోని 4 మరియు 6వ పేరాలను పరిశీలిస్తే , ఉన్నత న్యాయస్థానము వారు విడుదలకువ్యతిరేకమైన అప్పీలులో ప్రత్యక్ష సాక్ష్యమును గూర్చి పూర్తిగా చర్చించలేదని తెలియును. ముఖ్యముగా, మృతురాలి కొడుకు , కోడలు కొంత వరకు డాక్టర్ (పి.డబ్ల్యు–16) లేక పరిశోధనాధికారి (పి.డబ్ల్యు–11) చెప్పిన దానిని తప్పుగా చూపిరి. రవికుమార్ (పి.డబ్ల్యు–2) , మృతురాలి కుమారుడు చెప్పిన ప్రకారముభాధితురాలు జయమ్మ స్పృహ కోల్పోయినందున , కుమార నాయక (పి.డబ్ల్యు–3) ఏర్పాటు చేసిన ఎడలబండిలో ఆమెను వెంటనేఆస్పత్రికి తీసుకెళ్ళే సమయములో మాట్లాడలేకపోయెను. అట్టి వాంగ్మూలములను నిరాకరించకుండా , నమ్మకుండా , గాయపడిన జయమ్మ 1:15 ఉదయం సమయములో, ఆరోపించబడిన మరణ వాంగ్మూలము రికార్డు చేయునపుడు ఆమె మానసిక స్థితి సరిగానే ఉన్నదని అంగీకరించుట సాధ్యము కాదు. గాయముల వలన మరియు బాధ నివారణ మందులు వేయుట వలన ఆమె యొక్క మానసిక స్థితి ఎలాంటి ప్రభావమునకు లోనైఉండునో చక్కగా వూహించవచ్చును. అలా కాకుండా , ఉద్దేశపూరితమైన వాంగ్మూలము లిచ్చిన డాక్టర్ (పి.డబ్ల్యు–16) మరియు పోలీసు అధికారి (పి.డబ్ల్యు.11) రూఢి పర్చిన, వ్రాసిన పత్రము (ఎక్స్.పి–5) పై ఉన్నత న్యాయస్థానము, వారు ఆధారపడిరి. అట్టి తీర్మానము, మా పరిశీలనాత్మక అభిప్రాయము ప్రకారము పూర్తిగా దోష భరితము మరియు రికార్డులోని సాక్ష్యాధారాలను తప్పుగా చదువుట వలన జరిగినది. డాక్టర్ (పి.డబ్ల్యు–16) చెప్పిన ప్రకారము బాధితురాలు 80% గాయాలను ఆమె చేతులతో సహ పొందినదని ముందుగానే గమనించబడెను. దానికి భిన్నముగా, బాధితురాలి చేతికి గాయములు కాలేదని , అందువలననే ఆమె ఎడమ బొటన వ్రేలి ముద్రను మరణ వాంగ్మూలము పై (ఎక్స్.పి–5) వేయగలిగినదని పోలీసు ఆఫీసర్ (ఎక్స్.పి–11) గట్టిగా చెప్పెను. ఇట్టి కళ్ళు జిగేలుమను వైవిధ్యములు ఉన్నత న్యాయస్థానము వారి దృష్టికి దాటి ఉండకూడదు.

25. ఈ సందర్భములో మేము కూడా అప్పీలుదార్లకు ఆపాదించబడిన ఉద్దేశము యొక్క వైఖరిని త్రవ్వి చూడవల్సినది. తిప్పేస్వామి నాయక , గాయపడిన – మృతురాలి కుమారుడు , తిప్పేస్వామి నాయక, మొదటి అప్పీలుదారు భర్తకు కొట్టేననియూ మరియు అప్పీలుదార్లు రూ.4000/– ఆస్పత్రి ఖర్చులు పెట్టుకొనిరానియూ , అట్టి సొమ్మును గాయపడిన – మృతురాలిని ఇమ్మని గట్టిగా అడిగిరనియూ, తదుపరి వారు ఆమెను కిరోసిన్ లోముంచి , నిప్పంటించిరనియూ డాక్యుమెంట్ (ఎక్స్. పి–5) తెలుపుచున్నది. గాయపడిన ఆమె నుండి ఎటువంటి కోపచార్య కన్పించనందున ఈ అప్పీలుదారులకు గల కారణములోని స్వభావములో ఎటువంటి పస ' కనిపించదు వాస్తవానికి మృతురాలి కోడలు సరోజ బాయి (పి.డబ్ల్యు–5) మొదటి ప్రతివాది భర్తకు గాయాలైనవన్న విషయమును పూర్తిగా త్రోసిపుచ్చినది. అంతేకాక , అట్టి సంఘటన జరిగినదని నిరూపించుటకు

ఎలాంటి రుజువు లేదన్నది వాస్తవము. కాబట్టి , అట్టి చెప్పబడిన ఉద్దేశము ఎంత మాత్రము నిరూపించబడలేదని మేము తృప్తిచెందితిమి. అందువలన వాంగ్మూలము ఎక్స్. పి-5 , జరగని సంఘటన గూర్చి చెప్పుచున్నదని నమ్ముచున్నాము.

26. ముద్దాయిలు జయమ్మను చంపాలనే ఉద్దేశముతో ఆమె ఇంటికి వెళ్ళి , పాత జగడములను మనసులో పెట్టుకొని గొడవ పెట్టుకొని ఆమెను కిరోసిన్లో ముంచి నిప్పుపెట్టిరని అన్ని సహేతుక సందేహలకు అతీతముగా ప్రాసిక్యూషన్ వారు నిరూపించుటకు సమర్ధత కలిగి ఉన్నారా అన్ని ప్రశ్నను అడిషనల్ సెషన్స్ జడ్జి , చిత్రదుర్గ వారు తేదీ.30-11-2001 నాటి వారి తీర్పులో నెంబరు.1 అంశముగా పొందు పర్చిరి. అడిషనల్ సెషన్స్ జడ్జి విస్తారముగా మొత్తము సాక్ష్యాధారాలను పరీక్షించి, సాక్షులందరూ, ఉద్దేశము లేక సంఘటన గూర్చి వెనుకంజ వేసి , తిరిగిపోయిన సాక్షులుగా మారిరని తీర్మానించెను. కాబట్టి , ఆయన ముందు శేషించిన ప్రశ్న ఏమనగా , అట్టి మృతి ఆత్మహత్య?లేక హత్య అనునది, తదుపరి ఆయన పాతదైపోయిన మరణ వాంగ్మూలము (ఎక్స్.పి-5) ను మరియు పోలీసు ఆఫీసర్ (పి.డబ్ల్యు-11) మరియు డాక్టర్ (పి-16 ) యొక్క వాంగ్మూలములను సూక్ష్మముగా విశ్లేచించిరి. విశ్లేషణ ఈ విధముగానున్నది.

i) మరణ వాంగ్మూలములో (ఎక్స్.పి-5) క్రొత్తగా చేర్చిన విషయములు. ii) పి.డబ్ల్యు.11 మరియు పి.డబ్ల్యు-16, చేతిపై గల గాయాల గూర్చి ఇచ్చిన వాంగ్మూలములలో వైవిధ్యముండుట.iii) 80% గాయలున్న బాధితురాలు వాస్తవానికి మాట్లాడే స్థితిలో గాని లేక వాంగ్మూలము ఇచ్చు స్థితిలో గాని ఉండుట జరగదు. iv) మృతురాలి కుమారుడు పి.డబ్ల్యు-2 , మృతురాలు అనగా తన తల్లి ఇంకొకరు కుమారుడు జైలు కెళ్ళి నందున భరించలేక ఆత్మహత్య చేసికొన్నదని స్వయముగా తెలిపెను.v)వాంగ్మూలమును (ఎక్స్.పి-5) రూఢి పరచు రుజువులు లేవు. vi) అప్పీలుదారులు నేరము చేసిరని చెప్పుటకు వాంగ్మూలము ఎక్స్.పి-5 తప్పమరే సాక్ష్యాధారములను ప్రాసిక్యూషన్ వారు తేలేకపోయిరి. కాబట్టి ఆయన ఒకే ఒక్క మరణ వాంగ్మూలము (ఎక్స్.పి-5) ఆధారముగా అప్పీలుదార్లకు శిక్ష విధించుట సురక్షితము కాదని తీర్మానించిరి.

27. ట్రయల్ కోర్టు వారి అభిప్రాయముతో మేము పూర్తిగా ఏకీభవించుచున్నాము. మేము ఆ ఉత్తర్వులోని పేరా 22లో ప్రత్యేకముగా తెలిపిన కారణములు ప్రాసిక్యూషన్ కేసు యొక్క యధార్ధతను మసక బార్చుటకు సరిపోవును. ఒక్క మరణ వాంగ్మూలము ఎక్స్.పి-5 ఆధారముగా శిక్షను ఒప్పుకొనుట కష్టమని మా అభిప్రాయము.

28. ఫలితముగా , పైన తెలిపిన కారణాల వలన , రెండు అప్పీళ్ళులో అనుకూలమైన తీర్పు ఇవ్వబడును. తేదీ.29-07-2008 నాడు ఉన్నత న్యాయస్థానము వారిచ్చిన తీర్పు కొట్టివేయబడెను.

మరియు అప్పీలుదార్లు విడుదల చేయబడిరి. ఇంతకు ముందు గానే వారికి బెయిల్ మంజూరైనందున వారి బెయిల్ బాండ్లు నివారించబడును.

.........సి జె ఐ

.......................
న్యాయమూర్తి
(సూర్యకాంత్)

.......................
న్యాయమూర్తి
(అనిరుద్ధ బోస్)

న్యూఢిల్లీ
తేదీ:07–05–2021.